జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఆదిలాబాద్

మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్

శనివారం | 18 | జనవరి | 2025 ◆ పేజీలు : 5



## బ్యాంకులు, ఎటిఎంల వద్ద పటిష్టమైన భద్రతా ప్రమాణాలు పాటించాలి

### పోలీస్ కమీషనర్ ఐపిఎస్ ఎం. శ్రీనివాస్

*మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 17(ప్రజాజ్యోతి)*



రామగుండం పోలీసు కార్యాలయంలో కమీషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా ఉన్న ఎసిపి లు వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు అధికారులతో బ్యాంకుల, ఏటీఎంల వద్ద భద్రతా ప్రమాణాలు, సిసి కెమెరాల ఏర్పాటు, ఆర్థిక నేరాలు, గతంలో రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరిగిన బ్యాంకు మరియు ఏటీఎం సంబందించిన నేరాల గురించి, భవిష్యత్తు లో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తలపై, తదితర అంశాలపై

మిగతా 2 లో...



# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- అధికారులు ప్రజలకు అందు బాటులో ఉండి సేవలందించాలి
- అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలి
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- ఈ నెల 24 వరకు పూర్తి జాబితా సిద్ధం చేయాలి
- మంత్రి సీతక్క (దనసరి అనసూయ)

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 17, (ప్రజాజ్యోతి)*

అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని, ఎలాంటి తప్పులకు తావివ్వకుండా అసలైన, అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా చూడాలని, ఈనెల 24 వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన వారి పూర్తి జాబితా సిద్ధం చేయాలని తెలంగాణ రాష్ట రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశించారు. శుక్రవారం నిర్మల్ జిల్లాలోని ఐడిఓసిలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లాస్థాయి కార్యాచరణ ప్రణాళిక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమవేశంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, శాసన సభ్యులు, ఎమ్మెల్సీ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ చైర్మన్ , డీసీ సీబీ చైర్మన్, సబ్ కలెక్టర్ లతో కలసి సంబంధిత అధికారులు డిఆర్ డి ఓ, డిపిఓ, సిఈఓ, డిఏఓ, హౌసింగ్, పంచాయతీరాజ్, సివిల్ సప్లై, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకా లు అందేలా క్షేత్ర స్థాయిలో ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలనీ, నా లుగు పథకాల అమలు కు సం బంధించి పూర్తి స్థాయిలో ఈ నెల 24 వరకు జాబితాను అం దించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించి పేద రికం లో ఉన్న వారిని, దారిద్ర్య రేఖకు దిగువనున్న వారిని గు ర్తించి వారికి లబ్ధిచేకూరేలా పకడ్బందీగా ఫీల్డ్ వెరిఫికేషన్ జరగాలని అన్నారు. పూర్తిస్థా యిలో అన్ని సర్వేలు ఈ నెల 24 వరకు పూర్తి చేయాలని జి ల్లాలో 80% వరకు అర్హత కలి గిన వారే ఉన్నారని, రేషన్ కా ర్డులుగాని ఇందిరమ్మ ఇళ్లు గా ని, గ్రామీణ ప్రాంతాల్లో రైతుల్లో అర్హతలు కలిగి ఉంటారు కా వున విచారణ చేసి అధికారు లు అన్నికోణాల్లో ఆలోచించి మానవతా దృక్పథం తో పేద వారి విషయంలో వాళ్ళ ఇల్లు దగ్గరికి వెళ్లి సర్వే చేయాలని, వారి జీవనశైలిని దృష్టిలో ఉం చుకొని సర్వే చేయాలని, కచ్చి తంగా అలాంటి వారిని అంద రినీ పరిగణలోకి

మిగతా 2 లో...



## తప్పుడు అఫిడవిట్ సమర్పిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు

### పోలీస్ కమీషనర్ ఐపిఎస్ ఎం. శ్రీనివాస్

*మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 17(ప్రజాజ్యోతి)*

తమపై ఎలాంటి పోలీస్ కేసులు లేవు అని క్లియరెన్స్ నిమిత్తం కొంతమంది తప్పుడు అఫిడవిట్ లు సమర్పించడం జరుగుతుంది కావున అట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని రామగుండం పోలీస్ కమిషనర్ సిఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని వారు పాస్ పోర్ట్ కోసం, ఉద్యోగ నియామకాల కోసం, బయట దేశాలకు వెళ్లడం కోసం, తదితర కంపెనీ, సంస్థలు, పరిశ్రమలలో పనిచేయడం కోసం పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ (పీవీసీ) పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ (పీసీసీ) కోసం దరఖాస్తు లు

మిగతా 2 లో...

## సీఎంపీఎఫ్ బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశం



*రామకృష్ణాపూర్, జనవరి 17(ప్రజాజ్యోతి):*

కోల్ మైన్స్ ప్రావిడెండ్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్) 183వ బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశంలో శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో జరిగింది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పింఛన్దారుల సంక్షేమం దృష్ట్యా పింఛన్ నిధి సుస్థిరతకు సమష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. తొలిసారిగా హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు,

మిగతా 2 లో...

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందెలా చర్యలు చేపట్టాలి

- ట్రైబల్ - నాన్ ట్రైబల్ రైతు లకు బ్యాంకు రుణాలు ఇచ్చి న్యాయం చేయాలి
- కొత్త రేషన్ కార్డులు అందరికి ఇచ్చేలా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి
- టైగర్ జోన్ పరిధిలోని ఆదివాసి రైతులకు పట్టాలు అందేలా చర్యలు తీసుకోవాలి
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క తో కలసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాస్థాయి కార్యచరణ ప్రణాళిక సమావేశంలో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే



2 లో...

# వైరస్ ల నుంచి రక్షణకు మాస్కు ధరించాలి

*బెల్లంపల్లి, జనవరి 17(ప్రజాజ్యోతి)*




బ్యాక్టీరియాలాద్వారావ్యాప్తిచెందే వివిధ రకాల వైరస్లు వ్యాధులనుంచి రక్షణకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మాస్కు ధరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఎంపివి వైరస్ కు సంబంధించి జిల్లాలలో కేసు నమోదు కాలేదని ప్రజలు ఆందోళన చెందవద్దని తెలిపారు, వైరస్ సోకినట్లయితే దగ్గు, జ్వరం, ముక్కుదిమ్మడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కల్పిస్తాయని పేర్కొన్నారు.

# సీఎంపీఎఫ్ బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశం



(మొదటి పేజీ తరువాయి...)

కార్మిక సంఘాల ప్రతినిధులు, సీఎంపీఎఫ్ అధికారులు, బొగ్గు కంపెనీల ప్రతినిధులు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తి ద్వారా దేశ అభివృద్ధికి కృషి చేస్తున్న కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం కోసం సీఎంపీఎఫ్ ద్వారా సేవల అందిస్తున్న విషయాన్ని బొగ్గు మంత్రి త్వ శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ గుర్తుచేశారు. ఈ పింఛన్ సేవలను మరింత మెరుగు పరచడంతోపాటు, కార్మికులకు పింఛన్ భద్రతను కల్పించడంపై విస్తృతంగా చర్చించారు. పింఛన్ నిధిని ఆర్థికంగా పరిపుష్టి పరచడం, పింఛన్ నిధిని అత్యంత పారదర్శకంగా సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రూపిందర్ బ్రార్, సంయుక్త కార్యదర్శి, ఫైనాన్సియల్ సలహాదారు మిస్ నిరుపమా కొట్రూ, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సంతోష్, సీఎంపీఎఫ్ కమిషనర్ విజయ్ కుమార్ మిశ్రా, యూనియన్ల నుంచి బోర్డు ఆఫ్ ట్రస్టీలు రామేంద్ర కుమార్, కె.లక్ష్మారెడ్డి, డి.డి.రామానందన్, రాకేశ్ కుమార్, ఆశీశ్ క్రిష్ణమూర్తి, డి.ఎన్.సింగ్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ఎస్ఈసీఎల్ సీఎండీ డాక్టర్ ప్రేమ్ సాగర్ మిశ్రా, కోలిండియా డైరెక్టర్ (పర్సనల్) డాక్టర్ వినయ్ రంజన్, డైరెక్టర్ (ఫైనాన్స్) ముకేశ్ అగర్వాల్ హాజరయ్యారు. సింగరేణి డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, జి.వెంకటేశ్వరరెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం (వెల్ఫేర్) శ్రీనివాసరావు, సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ శ్రీహరి పచౌరి తదితరులు పాల్గొన్నారు.

# తప్పడు అఫిడవిట్ సమర్పిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి...)

చేసుకొనేవారు కొంతమంది వారిపై గతంలో కేసులు నమోదు కాబడిన కూడా తమపై ఏలాంటి కేసులు లేవని పోలీస్ కేసుల క్లియరెన్స్ నిమిత్తం తప్పుడు అఫిడవిట్ లు సమర్పించడం జరుగుతుంది. రామగుండం కమీషనరేట్ స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిబ్బంది వారి దరఖాస్తు ఆధారంగా విచారణ చేసినప్పుడు కొంతమంది పై కేసులు నమోదు కాబడినవి అని గుర్తించడం జరిగింది. గతంలో కూడా తప్పుడు అఫిడవిట్ ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఇప్పుడు తప్పుడు అఫిడవిట్ లు ఇచ్చిన సుమారు 20 మందిని స్పెషల్ బ్రాంచ్ వారు గుర్తించడం జరిగింది వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుంది. భవిష్యత్తు లో కూడా పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరు తప్పుడు అఫిడవిట్ సమర్పించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ గారు హెచ్చరించారు. అఫిడవిట్ నోటరీ చేసే వాళ్ళు కూడా మీ దగ్గరకు అఫిడవిట్ కోసం వచ్చే వాళ్లకు కూడా తప్పుడు సమాచారంతో అఫిడవిట్ సమర్పిస్తే విచారణలో పోలీసు వారు గుర్తించడం ద్వారా కేసులు నమోదు కాబడతాయని తెలియజేయాలని సూచించారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

(మొదటి పేజీ తరువాయి...)

తీసుకోవాలని అన్నారు. ఈ పథకాలు ఎక్కువ మందికి అందే విధంగా కృషి చేయడం మన లక్ష్యం అని, పేద లకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. అధికారులను కోరేది ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం ఇంది రమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రై తు భరోసా గాని కచ్చితం గా మీరు చేసే సర్వే మీద ఆధారపడి ఉంటుందనీ, ప్రజలకు మీరు మంచి సేవ చేయాలనీ అన్నారు. అధికారులు మీరు ఎ ప్పుడు ప్రజలకు అందుబాటు లో ఉండాలని, మీ మీద వారు ఆధారపడి ఉంటారని, ప్రతి మండలానికి ఒక ల్యాండ్ లైన్ కాంటాక్ట్ నెంబర్ పెట్టాలని, ప్ర జలకు అందుబాటులో ఉంచా లని అన్నారు. జిల్లా కలెక్టర్ గాని జిల్లా అధికారులు గానీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ స్కీం కు సంబంధించిన వాటిని తొంద రగా పూర్తి చేయాలని, స్థానికం గా ఉన్న ప్రజా ప్రతినిధుల ప్ర తిపాదనలు దృష్టిలో పెట్టుకొని వాటిని గుర్తించి సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. రై తు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధిం చి ఈ నాలుగు పథకాల అమ లు కు 26న శ్రీకారం చుట్టను న్నట్లు తెలుపుతూ ఈ ప్రక్రియను సజావుగా విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా కలె క్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా కార్యాచరణ జిల్లాలోని 509 రెవిన్యూ గ్రా మాల డేటా సంబంధిత వ్యవ సాయ అధికారులకు అందుబా టులో ఉంచడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి విస్తరణ అధికారి, రెవిన్యూ అధికారితో తన పరి ధిలోని గ్రామాలని సందర్శించి, ఈ జాబితాలో వ్యవసాయ యోగ్యంకానీ భూముల జాబితాను తయారు చేస్తారని పేర్కొన్నారు. జిల్లాలోని 18 మండలాలలో 102 విస్తరణ అధి కారులు జనవరి 16వ తేదీ నుండి సర్వే ప్రారంభించడం జరిగిందని అన్నారు. దరఖా స్తుదారునికి ఇంటి స్థలం ఉన్నదా లేదా ఉంటే దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ ఉన్నవా అందులో సాదా సెల్ డిడి, రిజి స్ట్రేషన్ డాక్యుమెంట్, ప్రాపర్టీ టాక్స్ గాని చాలా రకాల డా క్యుమెంట్లు అడగడం జరిగింద ని, ఏజెన్సీ ఏరియాలో కూడా ఇంటి స్థలం ఉంటే డాక్యుమెంటు పరిశీలించి వారికి కూడా ప్రభుత్వం నుండి ఆర్థిక సహా యం పొందవచ్చునని, సర్వే జరిగేటప్పుడు అన్ని చెక్ చేయ డం జరుగుతుందని, సర్వే చేసే టప్పుడు కూడా ఏమైనా త ప్పు పోయినవి తెలిస్తే వాటిని సరిగా విచారణ చేయడం జరు గుతుందని తెలిపారు. ట్రైబల్ గాని నాన్ ట్రైబల్ గాని ఏమై నా కంప్లైంట్ వస్తే దానిపై ఎం క్వయిరీ చేయడం జరుగుతుం దని, రేషన్ కార్డు దరఖాస్తుదా రులకు సంబంధించిన సర్వే జరిగేటప్పుడు దరఖాస్తుదారని కి రేషన్ కార్డు ఉందా లేదా ఉం టే అందులో పెండ్లి అయిన కుమారుడు ఉంటే మళ్ళీ అత ను వేరే రేషన్ కార్డు కొరకు దర ఖాస్తు చేసినప్పుడు కొన్ని తప్పి నవి అని తెలిసిందని, అలాంటి వాటిపై వెరిఫికేషన్ చేయాలనీ అధికారులకు సూచనలు ఇవ్వ డం జరిగిందని అన్నారు.

## లబ్ది దారులను గుర్తించే ప్రక్రియ

ప్రతి గ్రామ పంచాయతీ లో గ్రామసభలు నిర్వహించడం. ముసాయిదా జాబితాను గ్రామ సభలో ప్రదర్శించడం, చదివి వినిపించి తుది జాబితాను ఆమోదించడం. ఒక వేళ గ్రామ సభలో అభ్యంతరాలు వచ్చిన చో ఎం పి డి ఓ అట్టి వాటిని స్వీకరించి, పరిశీలించి 10 రో జులలో తగు చర్యలు తీసు కుంటారని తెలిపారు. ఈ సంద ర్భంగా ఉమ్మడి అదిలాబాద్, బోథ్ ,నిర్మల్, ఖానాపూర్, ము దోల్ శాసన సభ్యులు వారి సందేహాలను , అభిప్రాయాల ను తెలుపగా మంత్రి సీతక్క సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమీక్షలో ఉమ్మడి అదిలా బాద్ కలెక్టర్లు అదిలాబాద్ , నిర్మల్, ఆసిఫాబాద్, మంచి ర్యాల రాజర్షి షా, అభిలాష అభినవ్, వెంకటేష్ దోత్రే, కు మార్ దీపక్, శాసనసభ్యులు పాయల్ శంకర్, అనిల్ జాద వ్, రామారావ్ పటేల్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావ్, పాల్వాయి హరీష్, వెడ్మ బొజ్జు పటేల్, ఈశ్వర్, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధి కారులు, తదితరులు పాల్గొ న్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందెలా చర్యలు చేపట్టాలి

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 17, (ప్రజా జ్యోతి)*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కం గా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి పేదవాడికి అందేలా చర్యలు తీసుకోవాలని ఖానాపూర్ ని యోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయి కార్య చరణ ప్రణాళిక సమావేశంలో జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క తో కలసి పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజ న, గిరిజనేతర రైతులకు పట్టా లు లేవని, 2014 కు పూర్వం పిపి ల్యాండ్ లకు పహానిలు ఇచ్చి రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పీపీ ల్యాండ్ లకు పహానిలు ఇవ్వకుండా రైతులకు తీవ్రంగా నష్టపరిచిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం పిపి ల్యాండ్ రైతు లకు బ్యాంకు రుణాలు ఇచ్చే లా చర్యలు చేపట్టాలన్నారు. టైగర్ జోన్ పరిధిలోని గిరిజన రైతులు సాగు చేసుకుంటున్న భూములకు సర్వే జరిగినప్ప టికీ ఇప్పటివరకు



పట్టాలు అం దలేదని, ప్రభుత్వం దీన్ని దృష్టిలో ఉంచుకొని పట్టాలు ఇవ్వా లన్నారు. రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ మ్మెల్సి, ఉమ్మడి జిల్లా ఎమ్మె ల్యేలు, జిల్లా కలెక్టర్లు, ఐటిడిఎ పిఓ, అదనపు కలెక్టర్లు, గ్రంథా లయ చైర్మన్లు, మార్కెట్ కమి టీ చైర్మన్ లు, ప్రజా ప్రతినిధు లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు, ఎటిఎంల వద్ద పటిష్టమైన భద్రతా ప్రమాణాలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి...)

సమావేశం నిర్వహించడం జరిగింది ,ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ లో 109 బ్యాంకులు, 79 ఏటీఎం సెంటర్స్ ,మంచిర్యాల జోన్ పరిధిలో 109 బ్యాంకు లు, 89 ఏటీఎం సెంటర్స్ లను గుర్తించడం జరిందని అన్నారు. బ్యాంకులు, ఎటిఎంల వద్ద పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు తూచ తప్పకుండా పాటించాలని, ఎటిఎం కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డును నియమించాలని సిపి ఆదేశించారు. నిరంతరం సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రామగుండము కమీషనరేట్ పోలీసులు నిర్వహించిన ఆడిట్ లో దాదాపు బ్యాంకులు, ఏటీఎంలలో అధిక నాణ్యత లేని సీసీ కెమెరాలు ఉన్నాయని, చాలా బ్యాంకుల వద్ద సెక్యూరిటీ గార్డులు లేరని ఈ సమావేశం అనంతరం అన్ని ఎటిఎంలలో, బ్యాంకులలో అలారం సిస్టమ్ లతో పాటు సిసిటివి కెమెరాలను తప్పని సరిగా ఏర్పాటు చేయాలన్నారు . సెక్యూరిటీని నియమించాలని, దోపిడీ సమయంలో సిబ్బంది ఎలా ప్రతిస్పందించాలో దానిపై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. లోపలికి వచ్చే వ్యక్తులను తనిఖీ చేయడానికి డ్యూటీలో ఉన్న గార్డుకు బ్యాంకు ప్రవేశ ద్వారం వద్ద ఒక డీఎఫ్ఎండీ (డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్)ను ఏర్పాటు హెచ్ హెచ్ ఎం డి (హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్) అందించాలి. సెక్యూరిటీ గార్డును బ్యాంక్ లేదా సెక్యూరిటీ ఏజెన్సీ నియమించినప్పటికీ, అతని వ్యక్తిగత సమాచారం యొక్క పూర్తి రికార్డు, అతని ఫోటోతో పాటు, బ్యాంక్ వద్ద ఉంచాలి. కొత్తగా నియమితులైన వారు లేదా తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడిన వారి పట్ల మరింత జాగ్రత్తగా ఉండండి. చాలా నేరాలలో నిందితులు సీసీటీవీ లపై స్ప్రే చేసి సిసిటివిలు పని చేకుండా చేసి దొంగాతలకు పాల్పడుతారు అదేవిధంగా డీవీఆర్ లను దొంగిలించి నాశనం చేయడం చేస్తారు కావున డివిఆర్ లను కనిపించేలాగా కాకుండా సీక్రెట్ ప్రాంతాలలో దాచాలి. అటెన్షన్ డైవర్షన్ గ్యాంగ్ లో భాగమైన నిజమైన కస్టమర్ లు మరియు అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడానికి మరియు ఆయుదాలు ఉపయోగం పై సెక్యూరిటీ గార్డులకు శిక్షణ ఇవ్వాలని, సెక్యూరిటీ గార్డ్, బ్యాంకు లోపల మరియు బయట పరిసరాలను, వ్యక్తులను వారి కదలికలు, ప్రవర్తనలను గమనిస్తూ ఉండాలి. బ్యాంక్ అధికారులను కూడా ఆదేశించారు. ఏటీఏమ్లలో డబ్బులు ఫీల్లింగ్ సమయంలో స్థానిక పోలీస్ అధికారులకు సమా



చారం ఇస్తే ఆ ప్రాంతంలోని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బందిని అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి బ్యాంకు అధికారులకు, సిబ్బందికి బ్యాంకు ఉన్న ప్రాంత పోలీస్ స్టేషన్ అధికారుల నెంబర్ లు తెలిసి ఉండాలి. హెల్ప్ లైన్ మరియు పోలీస్ స్టేషన్ ల సంప్రదింపు నంబర్ లను బోల్డ్ అక్షరాలతో వ్రాసి బ్యాంకు లోపల తగిన ప్రదేశాలలో ఉంచాలి, తద్వారా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు అవి సులభంగా కనిపిస్తాయి. ఇప్పటివరకు, దొంగలు ఎక్కువగా బ్యాంకులను రోజుకి తెరిచినప్పుడు లేదా మూసివేయబడిన సమయంలో మరియు వారి భోజన విరామ సమయంలో కూడా లక్ష్యంగా చేసుకున్నారు. కాబట్టి ఈ సమయంలో సెక్యూరిటీ గార్డుతో పాటు బ్యాంకు ఉద్యోగులు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఏదైనా ప్రమాదకరమైన సంఘటన జరినప్పుడు డయల్ 100 కు ,స్థానిక పోలీస్ కి సమాచారం ఉంచాలి. పని వేళల్లో మరియు తర్వాత బ్యాంకు ఆవరణలో కూర్చోవడానికి బదులు, బయట ప్రధాన ద్వారం వద్ద ఉండి అప్రమత్తంగా విదులు నిర్వహించాలి బ్యాంకు సమయం తరువాత బ్యాంకు ను పూర్తిగా డోర్స్ క్లోజ్ చేసి పని చేసుకోవాలి. బ్యాంకుల నుండి బంగారం ,డబ్బులు డ్రా చేసుకొని వెళ్ళే వాళ్ళను లక్ష్యంగా చేసుకుని, వారిని అనుసరించి వారిని దోచుకుంటారు. బ్యాంకు బయట వాహనాలు నిలిపే ప్రాంతాలలో కూడా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలి. రాత్రి సమయంలో కూడా సెక్యూరిటీ గార్డ్స్ లను ఆకస్మికంగా వారి పనితీరు ను తనిఖీ చేయాలని సూచించారు. ఈ సమావేశం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఎ ఆర్ ఏసీపీలు ప్రతాప్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్, ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్, ఆర్ఐ దామోదర్, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులకు అందాలి

### రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి డి. అనసూయ సీతక్క









**నిర్మల్ అర్బన్ జనవరి 17 (ప్రజాజ్యోతి )**

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంక్షేమ పథకాల అమలుపై ఉమ్మడి జిల్లా స్థాయి ప్రణాళిక కార్యాచరణ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, అభిలాష అభినవ్, రాజార్షి షా, కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, ఎమ్మెల్సీ దండే విట్టల్, శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జు పటేల్, రామారావ్ పటేల్, పాయల శంకర్, అధికారులతో సమావేశం నిర్వహించారు.

సమావేశానికి హాజరైన మంత్రికి జిల్లా కలెక్టర్ పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. సమావేశంలో పాల్గొని మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను పగడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ పథకాలు అర్హులకే అందేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. జనవరి 26 నుంచి ప్రారంభించనున్న పథకాలను రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, సంబంధిత శాఖల అధికారులంతా సమన్వయంతో పనిచేసి, లబ్ధిదారులను పకడ్బందీగా ఎంపిక చేయాలన్నారు. అర్హులైన వారందరికీ పథకాలు అందజేసే భాద్యత అధికారులదేనన్నారు. రైతుభరోసా పథకానికి సంబందించి సాగుకు యోగ్యంకాని భూములను గుర్తించాలని ఆదేశించారు. గ్రామాల్లో గ్రామ సభలు, పట్టణాల్లో వార్డు సభలను నిర్వహించి గుర్తించిన అర్హుల వివరాలను వెల్లడించాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. అలాగే ఉమ్మడి జిల్లాలో నిరుపేదలందరికీ మెరుగైన విద్య, వైద్యం, త్రాగునీరు, విద్యుత్, రోడ్డు సౌకర్యం, తదితర వసతులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవలే నిర్మల్ ఉత్సవాలను విజయంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ కు, అధికారులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో నూతన పథకాల అమలు కోసం అర్హులను గుర్తించే ప్రక్రియ ప్రారంభించామన్నారు. పథకాల అమలుపై అధికారులకు దిశానిర్దేశం చేయడం జరిగిందని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపడతామని, జిల్లాలో నూతన రేషన్ కార్డుల కోసం 17491 దరఖాస్తులు వచ్చాయని, సర్వే ద్వారా ఇప్పటివరకు 2924 మంది అర్హులను గుర్తించనట్లు తెలిపారు. దీనికి సంబందించి సర్వే కొనసాగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల లబ్ధిదారుల వివరాలు గ్రామ, వార్డు సభలను నిర్వహించి గ్రామ సభల ఆమోదంతో సమగ్ర జాబితాను సిద్ధం చేస్తామని తెలిపారు. ఆ తర్వాత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మట్లాడుతూ, కొత్త రేషన్ కార్డుల మంజూరూ, రైతు భరోసా, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాలు అర్హులైన నిరుపేదలందరికీ అందేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. క్షేత్ర స్థాయిలో లబ్దిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా ఉండాలన్నారు. ఖానాపూర్ శాసనసభ్యలు వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, సంక్షేమ పథకాల అమలులో ఏజెన్సీ ప్రాంతాల నిరుపేదలకు న్యాయం జరగాలని కోరారు. క్షేత్రస్థాయి సర్వేలో నిరుపేదలను గుర్తించి వారికి పథకాలను అమలు చేయాలన్నారు. అంతకుముందు రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను మంత్రి సీతక్క, కలెక్టర్లు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దం డే విఠల్, ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు రాజర్షి షా, కుమార్ దీపక్, వెంకటేష్ ధోత్రే, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, నిర్మల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, కుష్బూ గుప్తా ( ఐటిడిఒ పిఓ), శ్యామలా దేవి, దీపక్ తివారి, శాసనసభ్యులు రామారావ్ పటేల్, పాయల శంకర్, అనిల్ జాదవ్ లు, మున్సిపల్ చైర్మెన్లు గండ్రత్ ఈశ్వర్, మేడిపల్లి సత్యం, గ్రంథాలయ చైర్మెన్ సయ్యద్ అర్జుమంద్ అలి, మార్కెట్ కమిటీ చైర్మెన్లు ప్రజాప్రతినిధులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామంలో నివశిస్తున్న గిరిజనేతరులకు ఏవిదంగా ఇం దిరమ్మ ఇళ్లు కేటాయిస్తారు..?

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్




**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 17, (ప్రజా జ్యోతి )**

ప్రభుత్వం పేదలకు అందజేస్తు న్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఎలా చేపడుతారని, ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనేతరులకు ఎలా మంజూరు చేస్తారని, వా రికి ఇళ్లు ఏ ప్రాతిపదికన కేటా యిస్తారని బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాదవ్ ప్రశ్నించారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థా నిక కలెక్టరేట్ లో తెలంగాణ రా ష్ట్ర పంచాయితీ రాజ్, రోడ్లు భవనాల శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ, అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి దనసరి అన సూయ (సీతక్క) అధ్యక్షతన జరిగిన ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణా ళిక – సమీక్షా సమావేశం లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి అదిలా బాద్ జిల్లాలో చాలా వరకు ఆ దివాసీ గిరిజనులు, ఏజెన్సీ గ్రా మలు ఉన్న అదిలాబాద్ జిల్లా లో గిరిజనేతరులకు ఎలాంటి రిజిస్ట్రేషన్ సంబంధించిన ఇళ్ల స్థలాలు లేవని అటువంటి వా రికి ఇందిరమ్మ ఇళ్ళను ఎలా కేటా యిస్తారని ఆయన ప్రశ్నిం చారు. ఆదిలాబాద్ జిల్లా అం టేనే అడవుల జిల్లా అని, ఇక్క డ చాలా వరకు వర్షాధారం మీదనే ఆధారపడి వ్యవసా యం చేస్తారని, అది జనవరి నుంచి ఫిబ్రవరి నెలకే పంటలు పండుతాయి అని మరి అలాం టి రైతులకు రైతు భరోసా ఏవి దంగా అమలు చేస్తారో చెప్పా లని డిమాండ్ చేశారు. గిరిజనేతరులు కూడా చాలా వరకు పోడు వ్యవసాయం చేస్తున్నారు కానీ వాళ్లకు ఎట్లాంటి హ క్కుపత్రాలు ఇస్తారని, వ్యవసా యం చేస్తున్నారు కానీ వారికి రైతు భరోసా లాంటి పథకాలు అందడం లేదు మరి అలాంటి రైతులకు ఆత్మీయ భరోసా ఇ స్తారా..? మరి రీ సర్వే చేసి వ్య వసాయ సాగులో ఉన్న భూ ములకు కూడా రైతు బంధు ఇస్తే బాగుంటది..!! అని ఆయన సూచించారు. ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు) ఇ ప్పటికే ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో చాలా మంది అర్హు లు ఉన్న కూడా కొందరి పేర్లు జాబితా ప్రకటించడంతో ప్రజ లలో గందరాగోల పరిస్థితి ఏ ర్పడ్డదని, అందుకు మంత్రి సీతక్క ప్రజలకు స్పష్టత ఇ వ్వాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనే తారులకు ఏవిదంగా ఇందిర మ్మ ఇళ్లు కేటాయిస్తారో ప్రజల కు చెప్పాలని ,అదే విధంగా ఇంటి స్థలంలేని ప్రజలకు ఏవి దంగా ఇండ్లు మంజూరు చేస్తా రని, ఏజెన్సీ ప్రాంతాల్లో నివసి స్తున్న గిరిజనేతరులకు ఎంత శాతం ఇండ్లు మంజూరు చేస్తా రు అనే వాటిపై స్పష్టత ఇవ్వా లని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కోరారు. బోథ్ నియోజకవర్గంలో చాలా వరకు నిరు పేదలు ఉన్నారు కావున బోథ్ నియోజకవర్గనికి ప్రత్యేక కోటా ఇచ్చి నియోజకవర్గ ప్రజల నైతి క అభివృదికి సహకరించాలి అని అన్నారు.

# డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డికి నిర్మల్ జిల్లా సమగ్ర స్వరూపం పుస్తకం అందజేత....



**నిర్మల్ అర్బన్ జనవరి 17 ( ప్రజాజ్యోతి )**

మానస సాహితీ సంస్కృతిక సేవా సంస్థ, తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డికి శుక్రవారం నిర్మల్ జిల్లా సమగ్ర స్వరూపాన్ని అందజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా చరిత్ర సంస్కృతి వారసత్వ సంపదకు సంబంధించిన అనేక వ్యాసాలు ఇందులో పొందుపరచడం జరిగిందన్నారు. పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు, నిర్మల్ జిల్లాను అధ్యయనం చేసే పరిశోధకులు ఇది కరదీపికగా ఉంటుందని కొనియాడారు. అనంతరం డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డి సేవలను కొనియాడారు. ఎందరో పేదలకి ఉచిత వైద్యాన్ని అందిస్తున్నారని, పేద విద్యార్థులకు చేయుతనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానస సాహితీ సాంస్కృతిక సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ తుమ్మల దేవరావు, తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షులు నేరెళ్ల హనుమంతు, ప్రముఖ రచయిత కబ్బడి రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 15,16,17 లలో లింగాపూర్ లో వీర బ్రహ్మం గారి విగ్ర హం ప్రతిష్ఠాపన మహోత్సవం



**కడెం, జనవరి 17 (ప్రజా జ్యోతి ):**

మండలంలోని లింగాపూర్ లో వచ్చే నెల (ఫిబ్రవరి) 15,16, 17 లలో విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ని ర్వహిస్తున్నట్లు విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు తెలిపా రు. పురోహితుడు బ్రహ్మశ్రీ రాజశేఖర్ శర్మచే ఈ ప్రతిష్టా పన తేదీలను ఖరారు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వీరబ్రహ్మేంద్ర స్వామి యొక్క ముహూర్తా ప్రతిష్టాపాన్ని వచ్చేనెల 15,16,17 తేదీలలో ప్రతిష్టాపన కార్యక్రమాన్ని జరు పనున్న సందర్భంగా లింగాపూర్ విశ్వబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సభ్యులు తెలిపారు.

# ఏమార్వో ద్వారా సర్టిఫికెట్ ఇవ్వాలి



**నార్నూర్ జనవరి 17(ప్రజా జ్యోతి )**

ఎస్సీ మాంగ్ కుల సర్టిఫికెట్ ఆర్డివో ద్వారా కాకుండా ఏమార్వో కార్యాలయం ద్వారా అందించాలని మాంగ్ సమాజ్ ఆధ్వర్యంలో ఏమార్వో రాజలింగు కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కుల సర్టిఫికెట్ ఆర్డివో ద్వారా తీసుకోవడంలో చాలా సమయం పడుతుందని, పై చదువుల కొరకు లేదా ఏదైన ఉద్యోగం దరఖాస్తు చేసుకువడం కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. సంతోష్, దినేష్, సాయి, వసంత్, సిద్దు, ప్రశాంత్ పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షుడిగా రాథోడ్ భిక్షాపతి

నార్నూర్ జనవరి 17 (ప్రజా జ్యోతి )



బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడిగా రాథోడ్ భిక్షపతిని నియమింపబడ్డారు. శుక్రవారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ మరియు పార్టీ ఎన్నికల అధికారి శ్రీశైలం ఆధ్వర్యంలో నియామకం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యక్షుడిగా పదోన్నతి కల్పించిన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. అధిష్టానం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడతానని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ మాజీ జిల్లా అధ్యక్షుడు బాబూలాల్ రాథోడ్, దేవి దాస్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాలను సుందరంగా తీర్చి దిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





ఆదిలాబాద్ బ్యూరో జనవరి 17, (ప్రజా జ్యోతి )

గ్రామాలను సుందరంగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ప్రజా ప్రభు త్వం కృషి చేస్తుందని,అసెంబ్లీ ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హా మీని దశల వారీగా నెరవేరుస్తు న్నామని ఖానాపూర్ నియోజ కవర్గ శాసనసభ్యులు వెడ్మ బొ జ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవా రం ఉట్నూరు మండలంలోని దంతన్ పల్లి గ్రామంలో 20 లక్ష ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభు త్వం ప్రత్యేక చర్యలు తీసుకుం టుందని అన్నారు. ప్రతి గ్రామం లో రోడ్డు, డ్రైనేజీ, నీటి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని పక్కగా అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామాలను అన్ని విధాలుగా అభి వృద్ధి చేసేందుకు కృషి చేస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమం లో జైనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ జైవంత రావు, ఆర్టీఏ జిల్లా సభ్యులు దూట రాజేశ్వర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, ఉట్నూర్ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యుం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇ క్బాల్, మాజీ సర్పంచ్ లు భీమ న్న, జగదీష్, కాంగ్రెస్ నాయకు లు దాసండ్ల ప్రభాకర్, రాజేష్, మ హేందర్, గ్రామ పటేల్లు, గ్రా మస్తులు తదితరులు పాల్గొ న్నారు.

## మూర్తి గురు స్వామి మృతి పట్ల సంతాపం ప్రకటించిన మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ బ్యూరో జనవరి 17, (ప్రజా జ్యోతి )



బెల్లూరి అయ్యప్ప స్వామి ప్ర ధాన అర్చకులు మూర్తి గురు స్వామి శుక్రవారం తను చాలించారు. ఈ విషయం తెలుసుకు న్న మాజీ మంత్రి జోగు రామ న్న తన మృతి పట్ల తీవ్ర సం తాపాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మూర్తి గురు స్వామితో తన కున్న స్నేహపూర్వక సంబంధం ఎన్నడు మరువలేనిదని పేర్కొ న్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# స్థలం లేని అర్హులైన వారికి స్థలం కొని ఇల్లు కట్టి ఇవ్వాలి

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ బ్యూరో జనవరి 17, (ప్రజా జ్యోతి )





ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో అర్హులై స్థలం లేని వారికి గుర్తిం చి స్థలం ఇచ్చి ఇల్లు కట్టి ఇవ్వాల్సిందేనని ఆదిలాబాద్ ఎమ్మె ల్యే పాయల్ శంకర్ కోరారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రం లో నిర్వహించిన ఉమ్మడి ఆది లాబాద్ జిల్లా స్థాయి కార్యక్ర మం ప్రణాళిక సమీక్ష సమావే శంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా మంత్రి సీతక్క, నాలుగు జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ఉమ్మడి అదిలాబాద్ ఎమ్మెల్యే జిల్లాకు సంబంధించి న జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ లో నెలకొ న్న సమస్యల తోపాటు రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీ య భరోసా, రేషన్ కార్డు తది తర పథకాల అమలుకై పలు సూచనలు చేశారు. వాస్తవానికి లబ్ధిదారునికి ఇళ్లు అవసరం ఉంది కానీ ఇంటి స్థలం లేదు, ఒక్కరికీ కూడా ఇంటి స్థలాలు ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్ల స్థలాల పంపిణీ పథకం అభా సు పాలు అయ్యే అవకాశం ఉందన్నారు. పేద వాడు ఇండ్ల స్థలాలు కొనుక్కోనే పరిస్థితి లే దన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూపాయలు ఐదు నుంచి ఆరు లక్షల పెడితేనే కానీ ప్లాట్లు రావడం లేదన్నా రు. వారు ప్లాట్లు కొనలే కొనలేరు, మనం ఇల్లు ఇవ్వలేము, వెనుకబడిన అదిలాబాద్ జిల్లా కు మంత్రి ద్వారా ముఖ్యమం త్రి కి ప్రత్యామ్నాయంగా చేసి అర్హులైన వారికి స్థలంతో పాటు ఇండ్లు మంజూరయ్యేలాచూడాలని సూచించారు.

## కోలాం గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే

ఆదిలాబాద్ బ్యూరో జనవరి 17, (ప్రజా జ్యోతి )



ఉట్నూర్ మండలంలోని జెం డగూడా, మొర్రిపేట్, శివగూ డా గ్రామాలలోని కోలాం, నా యక్ పోడు గిరిజనులకు ఖా నాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మబొజ్జు పటేల్ శుక్రవారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతం లోని నిరుపేదలకు సేవ చేయ డమే తమ లక్ష్యమని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని మారుమూల గ్రామాలలో పెరుగుతున్న చలిని దృష్టిలో ఉంచుకొని నిరుపేద కోలాం, నాయక పోడు గిరిజనులకు తమవంతుగా దుప్పట్లను పం పిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ జైవంత్ రావు, ఆర్టీఏ జిల్లా స భ్యులు దూట రాజేశ్వర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగం పల్లి చంద్రయ్య, ఉట్నూర్ మం డల అ ధ్యక్షుడు అబ్దుల్ ఖ య్యుం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు డు ఇక్బాల్, మాజీ సర్పంచ్ లు భీమన్న, జగదీష్, కాంగ్రెస్ నా యకులు దాసండ్ల ప్రభాక ర్, రాజేష్, మ హేందర్, గ్రామ పటేల్లు, గ్రామస్తులు తదితరు లు పాల్గొన్నారు.

## కార్మికులకు బిఆర్ ఎస్ ప్రభు త్వమే అండగా నిలిచింది

### మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ బ్యూరో జనవరి 17, (ప్రజా జ్యోతి )




కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ల క్ష్యంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేసిందని మాజీ మం త్రి జోగు రామన్న అన్నారు. ఏఐటీయూసీ అనుబంధ ము న్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వ ర్కర్స్ యూనియన్ జిల్లా మూ డవ మహాసభలను శుక్రవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్ర మ అతిథులుపలు అంశాలపై కార్మికులతో చర్చించారు. కా ర్మికులు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కరించే దిశగా ప్ర భుత్వంపై ఒత్తిడి పెంచుతామ ని ఈ సందర్భంగా మాజీ మం త్రి జోగు రామన్న పేర్కొన్నారు. ఐక్యంగా ఉంటూ డిమాండ్ల సా ధనకు కృషి చేయాలని పిలు పునిచ్చారు. కార్మికులకు తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని స్పష్టం చేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామ ర్శించిన మంత్రి సీతక్క





ఇచ్చోడ రూరల్ జనవరి 17, (ప్రజా జ్యోతి )

ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఇచ్చోడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మై మూద్ ఖాన్ ఇటీవల గుండెపో టుతో మరణించారు. ఈ విష యం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, రోడ్లు భవనాలు, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి దనసరి అనసూయ (సీతక్క) పరామ ర్శించారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై సమీక్షలో పాల్గొనేందుకు శుక్రవారం ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లాకు వ చ్చిన మంత్రి సీతక్క సాయం త్రం ఇచ్చోడలోని విద్యానగర్ కాలనీలో ఉన్న దివంగత మై మూద్ ఖాన్ ఇంటికి చేరు కొని కుటుంబ సభ్యులను పరామ ర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఏ మాత్రం అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు. సీతక్క తో కలసి ఎమ్మెల్సీ దండే విట ల్, జిసిసి చైర్మన్ కొట్నాక్ తిరు పతి, కరీంనగర్ గ్రంధాలయ చైర్మన్ సత్తు మల్లేష్, పార్లమెం ట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ, బోథ్ ఇంచార్జ ఆడే గజేందర్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అదిలాబాద్ ఇంచార్జ్ కంది శ్రీని వాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు గోక గణేష్ రెడ్డి, తెలంగాణ ఎస్టీ సెల్ స్టేట్ చైర్మన్ కొమరం కోటేష్, ఇచ్చోడ మం డల ప్రెసిడెంట్ కల్లెం నారాయ ణ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ చౌహన్ శశి రావు, బోథ్ నియో జకవర్గ మైనార్టీ చైర్మన్ ముస్త ఫా, బోథ్ నియోజక వర్గం ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరు లక్ష్మణ్, ఆసిఫ్ ఖాన్ వర్కింగ్ ప్రెసిడెం ట్, ఇచ్చోడ మండల జనరల్ సెక్రెటరీ చోలే ప్రభాకర్, ఇచ్చోడ టౌన్ ప్రెసిడెంట్ ఠాగూర్ విజ య్ సింగ్, సీనియర్ నాయకు డు కిషన్ చౌహాన్, మాజీ ఉప సర్పంచ్ మహబూబ్, ఆశన్న, శివ కుమార్, వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సమన్వయంతో కలిసి కట్టుగా పనిచేద్దాం

### జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క

### తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 17, (ప్రజాజ్యోతి)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అందరూ గ్రూపు విభేదాలను వీడి కలిసికట్టుగా పనిచేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. శుక్రవారం ఇచ్చోడ మండల కేంద్రంలో జరిగిన జిల్లా ముఖ్య నాయకుల సమీక్షా సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని, గత పాలకులు పది సంవత్సరాలలో చేయని అభివృద్ధి ఇందిరమ్మ సంక్షేమ రాజ్యంలో వచ్చిన పది నెలల్లోనే 6 గ్యారంటీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో అందరం కలిసి సమన్వయంతో ముందుకు వెళితే జిల్లా పరిషత్తులు, మండల పరిషత్తులలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని స్పష్టం చేశారు. శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పనిచేస్తే విజయం వరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి, టీపీ సీసీ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ జిల్లా గ్రంథాలయం చైర్మన్ సత్తు మల్లేష్, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే.గజేందర్ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్సీ దండే విట్టల్, జిసిసి చైర్మన్ కొట్నాక్ తిరుపతి, డీసీ సీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు గోక.గణేష్ రెడ్డి మాజీ ఎంపీపీలు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా ఫ్రింటల్ ఆర్గనైజేషన్ చైర్మన్లు, కౌన్సిలర్లు జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# గోదావరిలో పుణ్య స్నానాలు పూర్తి చేసిన ఆదివాసులు



**జన్నారం: జనవరి 17: (ప్రజాజ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలో జరిగే నాగోబా జాతరకు గోదావరి జలాన్ని సేకరించేందుకు వచ్చిన మెస్రం వంశీయులు మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కలమడుగు గ్రామ శివారులో ఉన్న గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించారు. నాగోబా జాతర ప్రారంభానికి వినియోగించే గోదావరి జలం కోసం శుక్రవారం మధ్యాహ్నం వారు కలమడుగు గోదావరి తీరానికి చేరుకొని గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అలాగే గోదావరి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించి గోదావరి జలాన్ని సేకరించి కేస్లాపూర్ కు తిరుగు పయనమయ్యారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో నేస్తం వంశీయులు పాల్గొన్నారు.

# సర్వేను పరిశీలించిన తహశీల్దార్



**జన్నారం జనవరి 17 (ప్రజాజ్యోతి)**

జన్నారం మండలం టీజీపల్లి గ్రామ శివారులో సాగుకు యోగ్యంకాని భూములపై అధికారులు నిర్వహిస్తున్న సర్వేను తహశీల్దార్ రాజ మనోహర్ రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల వ్యవసాయ అధికారి సంగీత, ఏఈఓ అక్రమ్, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# బుద్ధుడు, అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేయాలి

### భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గడపలే ప్రభాకర్

### జేత్వాన్ బుద్ధ విహార్ వాంకిడి



**వాంకిడి, జనవరి 17 (ప్రజాజ్యోతి)**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని బుద్ధుడు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క దళితుడు కృషి చేయాలని భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ డిప్యూటీ కలెక్టర్ ప్రభాకర్ గడపలే అన్నారు శుక్రవారం రోజూనా వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన శ్రామినర్ శిభీర్ సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. మార్చి నెల 1 నుండి 10 వరకు నిర్వహించే పది రోజుల శ్రామినర్ శిబీర్ కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రపంచ శాంతి కోసం బుద్ధుడు, అంబేత్కర్ ఇరువురు అవిశ్రాంత కృషి చేశారని, సమాజంలో శాంతి, నెలకొన్నప్పుడే అభివృద్ధి జరుగుతుందని వారు ప్రబోధించారని అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రజ్ఞా కుమార్ జాడే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు బాగా చదువుకొని సమాజానికి పే బ్యాక్ టు ద సొసైటీ అలవర్చుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఇరువురిని వాంకిడి మండల అంబేత్కర్ సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ, సిద్ధార్థ యువజన సంఘం, రమాబాయి మహిళా మండలి నాయకులు ఘనంగా సన్మానించారు. అంతకుముందు బుద్ధ వందనతో కార్యక్రమం ప్రారంభించి అనంతరం భారతీయ బౌద్ధ మహా సభ 2025 క్యాలెండర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధమసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కార్, ఉపాధ్యక్షులు దినేష్ ఉప్రే, ఫుల్ అంబెడ్కర్ బుద్ధ భూమి ట్రస్ట్ అధ్యక్షులు విజయ్ ఉప్రే, మండల అధ్యక్షులు జైరాం ఉప్రే, ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ ఉపాధ్యక్షులు దుర్గం హంసరాజ్ సమాజా అధ్యక్షులు కొబ్రగాడే విలాస్, రాజేంద్ర ప్రసాద్, నాయకులు రోషన్, సందీప్, బల్వంత్, అరుణ్, ఇంద్రజిత్, ప్రతాప్, నాగశేన్, మహేష్ రమేష్, దీపక్, రాజేశ్వర్, దిలాజి, శ్యామరావు, ప్రశాంత్ దుర్గే, తదితరులు పాల్గొన్నారు.





# రేచీనిలో రైతు భరోసా సర్వే



**బెల్లంపల్లి, జనవరి 17 (ప్రజాజ్యోతి)**

మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి నియోజకవర్గం లో తాండూరు మండలంలోని రేచీని గ్రామంలో శుక్రవారం రోజున రైతు సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు మండల పంచాయతీ అధికారి గ్రామ ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది రైతుల భూముల వివరాలను సేకరించారు, రైతు భరోసా సర్వేని పకడ్బందీగా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన ఉండాలి

### వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలి

### రోడ్డు భద్రత అందరి బాధ్యత

### పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్

**రామకృష్ణాపూర్, జనవరి 17 (ప్రజాజ్యోతి):**

రోడ్డు భద్రతా నియమాల పట్ల ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలని రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులకు రోడ్డు భద్రత పట్ల ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, హెల్మెట్ తప్పక ధరించాలని, పాదాచారులు రోడ్డు దాటే సమయంలో జీబ్రా క్రాసింగ్ గుర్తులు ఉన్నచోట రోడ్డు దాటాలనీ అవగాహన కల్పించారు. కొంతమంది యువకులు రోడ్లపై బైక్ రేసింగ్, ఫోటో షూటింగ్, బర్త్ డే వంటి కార్యక్రమలు చేస్తూ ప్రమాదలకు గురై విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఇకపై ఎవరైనా అలాంటి పనులు చేస్తూ రోడ్లమీద కనపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అవగహన కార్యక్రమంలో ఎస్ఐ జి రాజశేఖర్, ఏఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ జంగు, కానిస్టేబుళ్లు సునీల్, వెంకటేశ్వర్లు, సంజీవ్, సమ్మయ్య వాహనదారులు పాల్గొన్నారు.




# వాహనాల పార్కింగ్ కు షెడ్డు ఏర్పాటు చేయాలి

**బెల్లంపల్లి, జనవరి 17 (ప్రజాజ్యోతి)**

బెల్లంపల్లి 100 పడకల ఆసుపత్రి ఆవరణలో వాహనాల పార్కింగ్ షెడ్డు ఏర్పాటు చేయాలని రోగులు రోగాల బంధువులు కోరుతున్నారు, ఆస్పత్రిలో వాహనాలకు పార్కింగ్ లేకపోవడంతో వాహనాలు ఎండలో ఎండుతూ వానలో తడుస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కోట్లాది రూపాయలు వెచ్చించి ఆసుపత్రిని ఏర్పాటు చేసినప్పటికీ షెడ్డు నిర్మాణం చెయ్యకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.